జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 25 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4



## ప్రాంగణ నియామకాలలో 13 మంది
# యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



# చివరి ఆయకట్టు వరకు. సాగు నీరు అందించాలి

-ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-నీటి విడుదల షెడ్యూల్ పై రైతులకు ముందుగా సమాచారం అందించాలి
-రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి
-పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
రైతుల పంట పొలాలకు సాగు నీటి విడుదల సమయంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి వ్యవసాయ పొలాల వెంబడి రెండు కిలోమీటర్ల వరకు నడుస్తూ రైతులతోము చ్చటించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,

మిగతా 2 లో..

## నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను
# అలవర్చుకోవాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
-రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి
-విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి
-పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ పాఠశాల, కళాశాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని, ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయుడిలా

మిగతా 2 లో..

## డిప్యూటీ సీఎం భట్టి
# పీఏ మృతి

నివాళులర్పించిన భట్టి, పొంగులేటి, తుమ్మల



## పూర్తయిన కోటిలింగాల
# జాతర ఏర్పాట్లు

పోలీసు వారి పర్యవేక్షణలో జాతర.





**కారేపల్లి, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల కోటిలింగాలలో బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులపాటు జరిగే కోటిలింగాల జాతర ఏర్పాట్లు పూర్తయినట్టు ఆలయ కమిటీ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం దేవాలయం వద్ద ఆయన మాట్లాడుతూ సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతర ప్రతి ఏడు ఘనంగా జరుగుతుందని,

మిగతా 2 లో..

# చివరి ఆయకట్టు వరకు. సాగు నీరు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

సాగు నీటి విడుదల షెడ్యూల్ ను సంబంధిత ఆయకట్టు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులకు తెలిపారు. టెయిల్ ఎండ్ విధానంలో సాగునీరు సరఫరా జరగాలని ముందుగా చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరు విడుదల కావాలని అన్నారు. మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సహకార సంఘం వద్ద యూరియా నిల్వలు ఉండాలని, ఎప్పటి కప్పుడు నిల్వలను పరిశీలిస్తూ స్టాక్ విషయమై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు లాభసాటి పంట సాగు చేయాలని అన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువులు పెంచుకుంటే మనకు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ సూచించారు.

రైతుల పిల్లలు ఎక్కడ చదువుతున్నారు, గ్రామంలో త్రాగునీటి సరఫరా, పాఠశాల, ఆసుపత్రి పనితీరు ఎలా ఉన్నది మొదలగు వివరాలను తెలుసుకున్నారు.



## నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు.రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి పీఏ మృతి

**తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందేశం**

నా ప్రియమైన వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ మన మధ్య నుంచి వెళ్లిపోవడం చాలా బాధాకరం. ఆయన నిబద్ధత, కృషి, మరియు నిస్వార్థ సేవను మర్చిపోవడం అసాధ్యం. ఆయన తన వృత్తిపట్ల చూపిన గౌరవం, నిబద్ధత, బాధ్యతాయుతమైన వైఖరి అందరికీ స్ఫూర్తిదాయకం.

ఈ విషాద సమయంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని అన్నారు.

**భట్టి పీఏ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

**నివాళుర్పించిన మంత్రి తుమ్మల**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాకులు తక్కెలపల్లి శ్రీనివాస్ రావు గారు ఈ రోజు ఉదయం గుండెపోటుతో ఆకాల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**భట్టి విక్రమార్క పీఏ మృతికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని భట్టి విక్రమార్క మల్లు సంతాపం**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల నందిని భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

అతని కుటుంబ సభ్యులకు తన తరపున, భట్టి విక్రమార్క తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ప్రాంగణ నియామకాలలో 13 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రముఖ నిర్మాణ సంస్థ యస్.ఎల్.ఎస్. బిల్డ్కిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడు తమ కళాశాల విద్యార్థులు 13 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. టెక్నాలజీలతో పాటు నిర్మాణ రంగంలో కూడా ఎన్నో ఆధునిక మార్పులు చోటుచేసుకున్నాయని కృష్ణ తెలిపారు. ప్రపంచ అభివృద్ధికి నిర్మాణాలు ఒక సంకేతమని వారు గుర్తు చేసారు.కోర్ బ్రాంచ్ మనుగడ కష్టమైన తరుణంలో కూడా తమ సివిల్ విద్యార్థులు ప్రతిభను కనబరచి ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగానికి గాను గుడ్లవల్లేరులో నిర్వహించిన పూల్డ్రైవ్కు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొనా తమ కళాశాల విద్యార్థులు ముందు స్థానంలో నిలబడగలిగారని తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీగా ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయంగా 2.16 లక్షలు అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. హైదరాబాదు కేంద్రంగా నిర్వహించబడుతున్న యస్.ఎల్.ఎన్. బిల్డ్కిన్ సంస్థ భారీ ప్రాజెక్టులతో నిర్మాణరంగంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని, ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు. డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, సివిల్ హెచ్.ఒ.డి. బి. సురేష్, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన కోటిలింగాల జాతర ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

మూడు రోజులపాటు జరిగే ఈ మహా జాతరకు భక్తులు అధిక సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుండి సైతం వస్తారని అన్నారు.జాతర పరిసరాలు వడిదోడుగులతో ఉన్న భూమిని డోజర్ సహాయంతో చదును చేశామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాలుగా జాతర ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రత్యేకించి భక్తుల దర్శనార్థం,రద్దీని గమనించి క్యూలైన్లను పాటించే విధంగా చేశామన్నారు. దుకాణాల ఏర్పాట్లకు వేలం దారులు షెడ్ల నిర్మాణం జరుగుతుందని,భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు.

**ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి.**

ట్రాఫిక్ నియంత్రణపై పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని కారేపల్లి ఎస్సై ఎన్. రాజారామ్ తెలిపారు. జిల్లా వాసులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఈ కోటిలింగాల జాతరకు దైవ దర్శనం కోసం భక్తులు వస్తారని,వారికి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ పర్యవేక్షణ పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు.

## మహా శివరాత్రి సందర్బంగా తీర్థలా జాతరకు వచ్చే భక్తులకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ సూచనలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం పట్టణం వైపు నుంచి వచ్చే వాహనాలు వయా దానవాయిగూడెం, రామన్నపేట, కామాంచికల్ మీదుగా వచ్చి కామాంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జ్ రోడ్డు కి ఇరువైపుల సూచించిన పార్కింగ్ లో ఆర్టీసీ బస్సులు మీనహ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పార్కింగ్ చేసుకోగలరు. ట్రాక్టర్లు, లారీలు కామంచికల్, పాటివారి గూడెం నుండి జాన్బాద్ తండా వెళ్లే దారిలో వెళ్లి కామంచికల్ బ్రిడ్జి దగ్గర పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి.డోర్నకల్, పాపటిపల్లి మీదుగా వచ్చు వాహనాలు కామాంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామయిల్ తోట నందు పార్కింగ్ నందు వాహనాలు నిలుపగలరు.మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుంచి వచ్చు వాహనాలకు తీర్థాల గ్రామ ప్రవేశం నందు వాహనాలు నిలుపుకోగలరు. కురవి, ములకలపల్లి వైపు నుండి తీర్థాల జాతరలకు వచ్చు భక్తుల వాహనాలు అయిన ఆటో లు, ట్రాక్టర్లు వయా యంవి పాలెం, గుండాల తండా మీదుగా తీర్థాలకు చేరుకోగలరు. ఖమ్మం రూరల్ నుండి వచ్చు ద్విచక్ర వాహనాలు మరియు కార్లు వయా పల్లెగూడెం, గోళ్ళపాడు మీదుగా ఆకేరు బ్రిడ్ మీదిగా వెళ్లొచ్చునని సూచనలు ఇచ్చారు



# కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి - నున్నా నాగేశ్వరరావు

తెలంగాణ రాష్ట్రంలో కేరళ హెల్త్ పాలసీ తీసుకొని రావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడెపూడి విజ్ఞాన కేంద్రం, మరియు సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో

ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు తిరిగి మార్చి ఫస్ట్ తేదీ శనివారం జరగబోతున్న సందర్భంగా సోమవారం మెడికల్ క్యాంపు వాలంటీర్లు సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రి ఆధిక బిల్లులపై కూడా




ప్రభుత్వం దృష్టి సారించి వైద్యం అనేది ప్రజలకు అందరికీ ఒక హక్కుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, ఎస్.కె అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, శివనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, జి శ్రీదేవి , జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, పి వాసు, పి.నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు

# గమిడి కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రముఖులు



**కారేపల్లి,ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన గమిడి నరసింహారావు మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది సోమవారం ఆమె స్వగృహం నందు దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దశదినకర్మల్లో మండలానికి చెందిన ప్రముఖులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,నాయకులు భానోత్ రామ్మూర్తి, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు,గుగులోతు శ్రీను, ముత్యాల సురేష్,వాకాటి సురేష్, కడియాల సుధాకర్, కమలాపురం గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో ఉండాలి..



క్రాంతి కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..

**తల్లాడ(వైరా), ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):**
స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మా విద్యాసంస్థను గ్రామీణ ప్రాంతంలో స్థాపించినప్పటికీ, నిత్యం పిల్లలకు అందుబాటులో ఉండి, అపారమైన అనుభవం గల అధ్యాపకులతో విద్యను అందిస్తున్నామని, విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, కాలానికి తగిన విద్యా ప్రమాణాలు అందిస్తున్నామని, అయితే విద్యా విధానం పట్ల పాలకుల తీరు మారాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు తగిన సహాయ సహకారాలు అందించడానికి



ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ యూత్ ఫెస్టివల్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. అదేవిధంగా గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి షీల్డ్ అందజేశారు. విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందించారు. విద్యార్థులు ఆట పాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, వాసిరెడ్డి సునీత, సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, వేణు, నరేంద్ర, నాగలక్ష్మి, రామకృష్ణ, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు..



**తల్లాడ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి అహ్మద్ పాషా కుమారుడు ఇజాజ్ పాషా కు ఆస్మా తో వివాహం జరిగింది. సోమవారం ఖమ్మంలో రిసెప్షన్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు తుమ్మలపల్లి రమేష్, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, కొమ్మినేని శ్రీనివాసరావు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు హనుమంతరావు, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, పడాల లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

## కారంపుడి సూర్యనారాయణకి సీపీఎం నివాళులు

**కారేపల్లి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోనిగాంధీనగర్ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కారంపూడి సూర్యనారాయణ(55) గుండెపోటుతో ఖమ్మంలో చికిత్స పొందుతున్న మృతి చెందారు. మృతుడికి భార్య పద్మ నలుగురు కుమార్తెలు ఉన్నారు. సోమవారం గాంధీనగర్ గ్రామంలో సూర్యనారాయణ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి సంతాపాన్ని తెలియజేసి నివాళులర్పించినారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల నాయకులు వజ్జా రామారావు, కేసగాని ఉపేందర్, ఏన్కూరు మండల పార్టీ నాయకులు ఆరికాయలపాడు మాజీ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వర్లు, గద్దలగూడెం మాజీ సర్పంచ్ కొనిజర్ల మండల పార్టీ నాయకులు పుల్లూరు వెంకటేశ్వర్లు,గాంధీనగర్ శాఖ కార్యదర్శి ఈసం వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు కేసాగాని రామ్మూర్తి, ఎర్రిపోతు ముత్యా%శీ%,కర్నాటి సీతారాములు,సింగు వెంకటేశ్వర్లు తదితరులు సంతాప సభలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన సదస్సు.



**కారేపల్లి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సోమవారం గృహ నిర్మాణ శాఖ అధికారులు, మండల అధికారులు కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో హౌసింగ్ ఈఇ శ్రీనివాస్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద కొత్త తండ గ్రామం లోని అర్హత గల కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది, ఐదు లక్షలతో మనం ఏ విధంగా ఇల్లు నిర్మించుకోవచ్చు అనే విషయంపై పూర్తి వివరాలు తెలిపారు. అదే విధంగా స్థల పరిశీలన కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. సురేందర్, ఎంపీ ఓ, ఏం.రవీంద్ర ప్రసాద్, గ్రామపంచాయతీ సెక్రటరీ హరి, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు హాజరైనారు.

## వీరయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని, పొన్నం..

**తల్లాడ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాలసాని వీరయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కె.వి), పొన్నం కృష్ణయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

### పుల్లయ్య బంజార రోడ్ లో అప్పయ్య దేవాలయ ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు



**కల్లూరు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**
ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని దేవాలయాలు ముస్తాబవుతున్నాయి.భక్తుల సౌకర్యార్థం తిరునాళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం వీరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు,ఈవో ఎస్ వి డి ప్రసాద్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

**చారిత్రికమైన కాకతీయులనాటి ఆలయం**
**ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు**



11వ శతాబ్దంలో కాకతీయుల కాలంనాటి చారిత్రికమైన చరిత్ర కలిగిన అప్పయ్య స్వామి ఆలయం ఒకటి.దశాబ్దాల పాటు భక్తులచే పూజలు అందుకుంటున్న అయ్యప్ప ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది.అటువంటి చరిత్ర కలిగిన శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు.శివరాత్రికి మూడు రోజులపాటు జరిగే జాతరకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహం పొందాలని కోరుకున్నట్టు తెలిపారు.లింగాకారంలో వెలసిన స్వామివారికి అభిషేకం చేసినట్లయితే కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తిరునాళ్లకు వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో కమిటీ నియమ నిబంధనలు పాటిస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.తిరునాళ్లకు వచ్చే పిల్లలు,పెద్దలను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన గేటు కారేపల్లి శివాలయము.

**కారేపల్లి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో బుగ్గ వాగు సమీపమున గల ఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయము రేపు బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా జరుగు శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబు అయిందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పరసపట్టాభిరామారావు, ఈవో, కే. వేణుగోపాలాచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పురాతనమైన గేటు కారేపల్లి శివాలయంలో ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కళ్యాణానికి మండల పరిధిలోని పలు గ్రామాలు, గార్ల, డోర్నకల్, కామేపల్లి, ఇల్లందు మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల హాజరవుతారని వారన్నారు. శివరాత్రి రోజు ఎవరైనా మై ళలు తీసుకునే భక్తులు ఉంటే వారి కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రత్యేక పూజారులను ఏర్పాటు చేశాము. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. కళ్యాణం అనంతరం మరుసటి రోజు స్వామివారిని గేటుకారేపల్లి, దుబ్బ తండా గ్రామపంచాయతీ పురవీధుల్లో ఎంతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించబడనని వారు పేర్కొన్నారు. స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు.



## ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

### టియస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు: షేక్ రంజాన్ ప్రశ్నించే గొంతుకుని గెలిపించండి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు: ఏవి నాగేశ్వరరావు





**పెనుబల్లి, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):**
పెనుబల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం జిల్లా యుటిఎఫ్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో
వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ కోరారు. అవినీతిపరులకు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలన్నారు. ఆలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అందువల్ల ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పిఈటిలు సహా వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రంజాన్ తెలిపారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యుయస్పిసి ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాడామని, ఈ ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని లేకపోతే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.
నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపి ఎఫ్ టి జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, టిఎస్ యుటిఎఫ్ జిల్లాకార్యదర్శి వి వి రామారావు, టిపి ఎఫ్ టి జిల్లా కార్యదర్శి వై శ్రీనివాస్, టియస్ టి ఎఫ్ పెనుబల్లి మండల అధ్యక్షులు జి.వీరస్వామి, టి పి టి ఎఫ్ నాయకులు చినరాము, యూటీఎఫ్ నాయకులు వి సోమ్లానాయక్, యన్ హెచ్ ప్రసాద్, పి.ముత్తయ్య, మనీరాం, బండి రాము, కృష్ణానాయక్, కె ఎస్ ఎస్ రాజు, వాసం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. సోమవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డిపాజిట్లు సేకరించి వంచించారని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో రూ. 5వేల కోట్లు వసూలు చేసి ఆస్తులు కొనుగోలు చేశారని, రిసార్ట్స్ నిర్మించారని ఆయన తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ యాజమాన్యం చేతులెత్తేసిందని దీనితో లక్షలాది మంది డిపాజిటర్లు నష్టపోయారన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే రూ. 500 కోట్ల వరకు చెల్లించాల్సిన సొమ్ము ఉంటుందని ఆయన తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులకు చెల్లించాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, బాధితుల సంఘం నాయకులు మునగంటి వీరబ్రహ్మాచారి, తేనె వెంకయ్య, మోటపోతుల శ్రీరాములు, లక్ష్మి, రమేష్, హేమ, అనసూర్య, పరిమళ, విజయ, కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చిత్రపటాన్ని అవమానించిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

### బిఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కార్యదర్శి పై ఫిర్యాదు

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీరాతండా గ్రామ పంచాయితి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కింద పడేసిన పంచాయితి కార్యదర్శి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసిల్దార్ పివి. రామకృష్ణ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా నాయకులు కొమ్ము పూలే, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి బాబు మాట్లాడుతూ అట్టడుగు, అణగారిన ప్రజలను వెలుగులోకి తీసుకుని వచ్చి, పీడిత తాడిత వర్గాల ఆశాజ్యోతి, పోరాటయోధుడు అంబేద్కర్ ను అవమానించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అనేక మంది విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం ,ప్రాథమిక హక్కులను కలిగించిన త్యాగశీలి అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ క్రింద పడేయడం అమానుషమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యదర్శిని విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్యదర్శి పై, కార్యదర్శికి వత్తాసు పలుకుతున్న అధికారుల పై ఎస్సి, ఎస్టీ కమీషన్, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

